TIMES OF VARTHA (15-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/15/2024 5:41 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ ఆదివారం, 15 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 130 పేజీలు 09 వెల : 6/-




## విద్యార్థుల ఉన్నతి కోసమే

# కామన్ డైట్..

### ఉప ముఖ్యమంత్రి భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు

మిగతా 9లో..

## ప్రయివేటుకు దీటుగా

# ప్రభుత్వ హాస్టల్స్

### భవిష్యత్ తరాల నిర్మాణ కేంద్రంగా గురుకులాలు : సీఎం రేవంత్‌రెడ్డి

- గురుకులాలకు గ్రీన్‌చానల్ ఫండ్స్
- డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చారిత్రాత్మకం
- ఉపాధి కల్పనకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ
- విద్యాశాఖను నేనే చూస్తున్నా.. గాడిన పెడతా
- రూ.21 వేల కోట్లు ఇచ్చాం.. మరింత పెంచుతాం
- పిల్లలతోనే భోజనశాల నిర్వహణ కమిటీలు
- చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంక్షేమ పాఠశాలల ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న వారిని భాగస్వాములుగా, భవిష్యత్ తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే ప్రభుత్వం భావిస్తోందన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి నిధులు విడుదల చేసేవారు.. కానీ ఇప్పుడు ప్రతి నెలా 10వ తేదీలోగా గ్రీన్ చానెల్ ద్వారా నిధులు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం 'కామన్ డైట్'ను సీఎం ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. వారితో ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, గురుకుల విద్య సెక్రటరీ శ్రీధర్, మహిళా చైర్‌పర్సన్ శోభారాణి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తాము తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయిందని, వాటిని తొలగించడానికి ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించారని గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా

మిగతా 9లో..



# నేనెక్కడికి పారిపోలేదు

### నటుడు మంచు మోహన్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పోలీసులకు అందుబాటులో లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వచ్చిన వార్తలపై నటుడు మంచు మోహన్‌బాబు స్పందించారు. తనపై వచ్చిన తప్పుడు వార్తలను ఖండించారు. మెరుగైన చికిత్స కోసం ఇంట్లోనే వైద్యం పొందుతున్నానని.. పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తాను పోలీస్ స్టేషన్ కు వచ్చి తన తుపాకిని సరెండర్ చేస్తానని.. దర్యాప్తునకు సహకరిస్తానన్న పోలీసులకు మోహన్‌బాబు చెప్పారు. కాగా, ఆస్పత్రి నుంచి డిచార్జ్ అయిన తర్వాత మోహన్ బాబు కనిపించడం లేదని, ఆయన తన నివాసంలో కూడా లేరని వార్తలు వచ్చాయి. నిన్నటి నుంచి పోలీసులకు అందుబాటులో లేకుండా పోయిన మోహన్‌బాబు కోసం ఐదు పోలీస్ బృందాలు రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా ఆయన క్లారిటీ ఇచ్చారు.

# అల్లు అర్జున్ విడుదల

### బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చంచల్‌గూడ జైలు నుంచి నటుడు అల్లు అర్జున్ శనివారం ఉదయం విడుదలయ్యారు. చంచల్‌గూడ జైలు వెనుక గేటు నుంచి అల్లు అర్జున్‌ను అధికారులు పంపించారు. ఎస్కార్ట్ వాహనం ద్వారా నివాసానికి అర్జున్‌ను పోలీసులు పంపించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందడంతో శుక్రవారం సాయంత్రం అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. అర్జున్‌కు మధ్యంతర బెయిల్ హైకోర్టు ఇచ్చింది. మధ్యంత బెయిల్ వచ్చినా కూడా రాత్రంతా ఆయన జైలులోనే ఉన్నారు. ప్రక్రియ ఆలస్యం కావడంతో శనివారం ఉదయం జైలు నుంచి విడుదలయ్యారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తా

క్లిష్ట సమయంలో తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ నటుడు అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అనంతరం ఆయన తన నివాసంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. "దేశవ్యాప్తంగా నాకు మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు. మీ ప్రేమాభిమానాలతో నా హృదయం నిండింది. నాపై అపరిమితమైన ప్రేమ చూపించిన



నా అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని అల్లు అర్జున్ అన్నారు. సంధ్య థియేటర్ వద్ద చోటుచేసుకున్న ఘటన గురించి మాట్లాడుతూ.." అది దురదృష్టకర ఘటన. ఆ కుటుంబానికి జరిగిన కష్టానికి నేను ఎంతగానో చింతిస్తున్నా. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటా. అది ఉద్దేశపూర్వకంగా జరిగిన ఘటన కాదు. ప్రమాదవశాత్తూ చోటుచేసుకుంది. అనుకోకుండా జరిగిన ఈ ఘటనలో నా ప్రమేయం లేదు. కుటుంబంతో కలిసి నేను థియేటర్‌లో సినిమా చూస్తున్నప్పుడు ఇది చోటుచేసుకుంది.

మిగతా 9లో..



# ఇప్పటికైనా కళ్లు తెరవండి..

- ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు కష్టాలు
- బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు
- మాటలే తప్ప చేతలు లేని వ్యక్తి రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి..? ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలసి నేడు హరీశ్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, గురుకులల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని అన్నారు.. కలుషిత ఆహారం విద్యార్థుల ప్రాణాలను బలిగొంటుందని , రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి అయినప్పటికీ ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నదన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని మండిపడ్డారు. గురుకులాలను పరిశీలించుకు వెళుతున్న ప్రతి పక్ష నాయకులను అడ్డుకుంటారని అన్నారు హరీశ్ రావు. మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి , సత్యవతి లను కూడా ఈ ప్రభుత్వం అరెస్టు చేసిందని

మిగతా 9లో..

# ఆ తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం : కవిత

- గ్రామ గ్రామానా తెలంగాణ తల్లి విగ్రహాలను
- ప్రతిష్టించే కార్యక్రమాన్ని కొనసాగిస్తాం
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యమకాలం నాటి నుంచి తెలంగాణ తల్లినే తాము ఆరాధిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామ గ్రామానా ప్రతిష్టించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం, బతుకమ్మను కించపరిచే విధంగా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేయడం నేపథ్యంలో

మిగతా 8లో..

# నేటినుంచి గ్రూప్-2 పరీక్షలు

- అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేత
- టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి దీటుగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో నియామకాల ప్రక్రియను చేపడతామని టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం అన్నారు. జనవరి చివరిలోపు యాక్షన్‌ప్లాన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. దాని ప్రకారం ఉద్యోగాల భర్తీని పారదర్శకంగా చేపడతామని వివరించారు. ఒక పరీక్ష మాత్రమే ఉంటే నోటిఫికేషన్ ఇచ్చిన ఆర్నెల్లలో, ప్రిలిమ్స్, మెయిన్స్ ఉంటే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఫలితాలు ప్రకటిస్తామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ ఉంటే తొమ్మిది నుంచి 12 నెలల్లో ఫలితాలు ఇస్తామని అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో

మిగతా 9లో..

TIMES OF VARTHA (15-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/15/2024 5:41 AM Page 2



## మైనారిటీ పాఠశాలను సందర్శించిన ఎస్సై నవీన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/భీమ్గల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెనూ అండ్ కాస్మొటిక్స్ చార్జెస్ పెంచిన సందర్భం గా భీంగల్ లోని మైనారిటీ పాఠశాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి చైతన్య కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భీంగల్ లోని మైనారిటీ స్కూల్ లో గల మైనారిటీ విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల నాయకులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, రఘు, అతీక్, జి. శ్రీనివాస్, సుమలత, సరితా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో అట్టహాసంగా కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

### కోటయ్య క్యాంప్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్

### కోటగల్లీ బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలు తనిఖీ





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రవేశపెట్టగా జిల్లాల్లోని వివిధ వసతి గృహాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వర్ని మండలం కోటయ్య క్యాంప్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాలలోని స్టోర్ రూం ను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. లైబ్రరీలో అందుబాటులో ఉంచిన పుస్తకాలను, హెల్త్ కేర్ రూమ్ లో సదుపాయాలు, ఔషధాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో అదనపు సదుపాయాలు అవసరం ఉన్నాయని గుర్తించిన కలెక్టర్, మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ చక్కగా చదువుకుని భవిష్యత్తు లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు.



ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసు కుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాల న్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టులు అంటే భయాన్ని విడనాడాలని, పాఠాలు అర్థం కాకపోతే సంకో చించకుండా ఉపాధ్యాయులను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. భవిష్యత్తులో ఎంత ఎత్తుకు ఎదిగినా, తల్లిదండ్రుల ను మర్చిపోకుండా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. కాగా, జిల్లా వ్యాప్తంగా గల అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.

### బాలికల వసతి గృహాలు తనిఖీ

అంతకుముందు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సహాయ అధికారి నర్సయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి భూమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఏ.ఓ బి.సహదేవ్, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులు రాధారాణి, కల్పన తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండలం ఈటూర్ శివారులోని శ్రీ శ్రీనివాస పత్తి మిల్లు యందు మధ్యప్రదేశ్ నుంచి గత నెల రోజుల క్రితం మధ్యప్రదేశ్ నుంచి సూర్యాపేట జిల్లా నాగారం మండలానికి జీవనోపాధి కోసం వచ్చిన కట్టే నానక్ రామ్ తండ్రి రామ్ లాల్ కట్టే వయస్సు (26 సం) రోజు వారీగా పని ముగించుకుని కుటుంబ విషయంలో భార్యతో అన్నం విషయంలో గొడవపడి తాను రోజు పడు కునే విధంగా పత్తి బేళ్లపై పడుకుని ఉండగా, రాత్రి పత్తి బేళ్లు ప్రమాద వశాత్తు కూలి, మృతుడు వాటి కింద పడి ఊపిరి ఆడక చనిపోయినాడని మృతుని భార్య కట్టే ప్రమీల భాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు.

## మన సాక్షి గొంతుక జర్నలిస్టును సన్మానించిన బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆలయ కమిటీ



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో చాళుక్య రాజులు వెయ్యి ఏళ్ల క్రితం స్థాపించిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శనివారం మండల, మున్సిపాల్టీకి చెందిన వివిధ పత్రికల జర్నలిస్టులు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ప్రమోద్ జర్నలిస్టులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మన సాక్షి గొంతుక జర్నలిస్టు గండేటి రాజేష్ గౌడ్ ను, వివిధ పత్రికల జర్నలిస్టులను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. స్వామికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని జర్నలిస్టులు తెలిపారు. అభయానికి మారుపేరుగా నిలిచే మరకత లింగేశ్వరుడు ఆరోగ్య దైవమని ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి అన్నారు. మరకత శివుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, అన్నదాన కార్యక్రమ చైర్మన్ దర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ శేఖర్, కమిటీ సభ్యులు హనుమంతు, గోపాల్, వెంకటస్వామి, లీలావతి, జనార్ధన్ పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాల్లో కొత్త మెనూ షురూ

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

సర్కారు గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో గల ఎస్సీ బాలికల బాలుర సంక్షేమ వసతి గృహాల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి కొత్త కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైట్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం ఇటీవల పెంచిందని గుర్తు చేశారు. దీంతో ఎనిమిదేళ్ల తర్వాత డైట్ చార్జీలు 40%, పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలు 200% పెరగనున్నాయని తెలిపారు. వీటిని నేటి నుంచే ప్రభుత్వం అమలు చేయనుందన్నారు. డైట్ చార్జీల వివరాలను అందరికీ కనిపించే విధంగా ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించారు. కామన్ డైట్ మెనూ, యూనిఫాం ప్రిపరేషన్ ప్రొసీజర్, స్టాండర్డైజేషన్ ఆఫ్ స్టోరేజ్, కిచెన్, డైనింగ్ ఏరియా మెయింటెనెన్స్ కోసం విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం హాస్టల్లను సందర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థులతో వారు ముచ్చటించి వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో గిరిరాజు, మెడికల్ ఆఫీసర్ డా. రేవతి, కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, మేనేజర్ అంజని కుమార్, వార్డెన్లు జయప్రద, వార్డు ఆఫీసర్లు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

### బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ బిల్లులు చెల్లించడంతోపాటు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో జరిగిన బిసిటియు సమావేశంలో వివిధ మండలాల బిసిటియు కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ బిసిటియు సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతన పిఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, బిసి ఉద్యోగుల కు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బిసి లకు రిజర్వేషన్లు అమలు చేయాలని, 4 పెండింగ్ డిఏ లను కూడా అమలు చేయాలని, గురుకుల ఆదర్శ పాఠశాల, కెజిబివిల సమస్యలను పరిష్కరించాలని, బిసి లకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ లు కంచరి రవి కుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, కార్యదర్శులు సతీష్ కుమార్, నామాల శంకర్, మోపాల్ మండల అధ్యక్షుడు గంగయ్య, మాక్లూర్ మండల అధ్యక్షుడు గంగోనె సంజీవ్, ఇందల్వాయి మండల ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బావితరాలకు విద్యావంతులను అందించే దిశగా డైట్ చార్జీలను పెంచిన ముఖ్యమంత్రి

### విద్యాలయాలను దేవలయలుగా మారుస్తున్న రేవంత్ రెడ్డి

### రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




భావితరాలకు విద్యావంతులను అందించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలను పెంచారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు అమలవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల లో కామన్ డైట్ పోస్టర్ ను ఆవిష్కరించి హ్యాండ్ బుక్ విడుదల చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపిన డ్రైనేజీ, ఎక్సాస్ట్ ఫ్యాన్ ల సమస్యను పరిష్కరిస్తామని, వంటగదికి కావాల్సిన ఎక్సస్ట్ ఫ్యాన్ లను సొంత నిధులతో అందిస్తానని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు ప్లే గ్రౌండ్ చదును చేయించాలని కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి ఆదేశాలు ఇచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో గతంలో ఉన్న పాలకులు ఏరోజు కూడా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచలేదని, ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయులు తమకు వచ్చే చాలీచాలని నిధులతో విద్యార్థులకు సరిపడే భోజనం అందించలేక ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు పౌష్టిక ఆహారం తీసుకొని శారీరకంగా, మానసికంగా బలంగా ఉన్నప్పుడే విద్యను సరిగ్గా అభ్యసించగలరని, విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తు తరాలలో రాష్ట్ర అభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేస్తారని నమ్మిన రేవంత్ రెడ్డి విద్యార్థులకు పోషక ఆహారం అందించాలని, డైట్ చార్జీలను 8 సంవత్సరాల తర్వాత సుమారు 40% పెంచడం జరిగిందని అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల 200 శాతం పెంచడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. పెరిగిన డైట్, కాస్మెటిక్ చార్జీలు అన్ని రెసిడె న్షియల్ పాఠశాలలో వర్తిస్తాయని, దీని కోసం సంవత్సరానికి ప్రభుత్వానికి 470 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిసినా దీని ద్వారా దాదాపు 8 లక్షల మంది ప్రయోజనం పొందుతారనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, పేద వర్గ పిల్లలకు ఉన్నత విద్య కొరకు, ప్రపంచ స్థాయి విద్య,అన్ని మౌలిక సదుపాయాలు అందించడం కోసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తుంది అని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. దానిలో భాగంగా మొదటి, రెండవ విడుతలుగా 54 స్కూల్ లకు అనుమతులు ఇచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆహార భద్రతను నిర్ధారించడానికి, ఆహార కలుషితన్ని నివారించడానికి, విద్యార్థులకు పోషక అవసరాలు తీర్చడానికి ఆహార భద్రత కోసం టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఒకే తరహాలో ఆహారం అందించడం కోసం కామన్ డైట్ పోస్టర్ మరియు హ్యాండ్ బుక్ ను అందించిందని, పాఠశాలలు ఏ విధంగా ఆహారం తయారు చేయాలో, వడ్డించే పద్ధతులు, కిచెన్ శుభ్రంగా ఉంచుకోవడం వంటి పడతుల కొరకు హ్యాండ్ బుక్ ను ప్రతి పాఠశాలకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ భూమన్న, ఏఎంసీ డైరెక్టర్లు మహిపాల్, రంజిత్, నవీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడెం గంగా ప్రసాద్, జిల్లా కార్యదర్శి గోపి, సీనియర్ నాయకులు లడ్డు గంగాధర్, మోర్తాడ్ టౌన్ అధ్యక్షుడు అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూమా రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నీరజ్, అర్గుల్ రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాల పరిశీలన..

### విద్యార్థులు బాగా చదువుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ పట్టణంలోని వసతి గృహాలను తాసిల్దార్ విట్టల్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ శనివారం పరిశీలించారు. శక్కర్ నగర్ లోని శాంతినగర్ లో గల ప్రభుత్వ వసతి గృహాలను పరిశీలించారు. వసతి గృహాల లోని పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులను పర్యవేక్షించారు.విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మెనూ అమాలుపై ఆరా తీశారు.మెనూ అమలులో నిర్లక్ష్యం వహించ వద్దని వార్డెన్ ని సూచించారు. అనంతరం వసతి గ్రహంలోని విద్యార్థులకు స్వేటర్లు, మాస్కులు, షూలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విఠల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ప్రతీ విద్యార్థి చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ ,వసతి గృహ సిబ్బంది ఉన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-12-2024


# వెట్టి చాకిరి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక ఎందుకు విస్మరిస్తున్నారు**

**వీరికి ఎటువంటి ఇబ్బందులకు గురి చేసినా బిజెపి అండగా ఉంటుంది**

**పోరాటంలో మీ వైపు ఉంటా, సీఎంకు లేఖ అందజేస్తా..**

**సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్షలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ చౌరస్తా వద్దగల ధర్నా చౌక్ లో శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమాలకు నిజామాబాద్ ఆర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష వెట్టి చాకిరి చేస్తున్న ఉద్యోగులను సత్వరమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు హనుమకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని అంగడిలో వదిలేసారని, ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా పాఠశాలలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులను, ఆఫీసులలో క్రమశి క్షణతో పని చేసే ఉద్యోగులను విధులు వది లేసి వీధుల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని ఎద్దేవా చేశారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను న్యాయపైన న్యాయపరమైన డిమాండ్ రెగ్యులరైజేషన్‌ను వెంటనే చేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు కల్పించాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిం చాలని కోరారు.

ముఖ్యంగా సమగ్ర శిక్షలో ఉన్నతాధికారులు ఈ ఉద్యోగుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించి వీరి పక్షాన నిలబడాలే కానీ బెదిరింపులకు పాల్పడకూడదని, ఒకవేళ ఉద్యోగులను ఏ రకమైన ఇబ్బంది లకు గురిచేసిన వారికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా వీరందరి కోరిక మేరకు ముఖ్యమంత్రికి తానే స్వయంగా కలిసి లేఖ అందజేస్తానని, ఈ లేఖ ప్రతిని దీక్షా శిబిరంలోని సంఘం నాయకులకు అందజేశారు. ముఖ్యంగా మీ సమస్యలు ఈ ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో అవసరమైన సందర్భంలో తానే ప్రత్యక్ష పోరాటానికి మీ వైపు ఉంటానని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బో, కొండ డాక్టర్ కొండ ఆశన్న, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రధాన కార్యదర్శి భూపేందర్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, నాయకులు ప్రకాష్, గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజా, పద్మ తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మందులు అందు బాటులో ఉంచాలన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో 20 అంబులెన్స్ సౌకర్యాలను మంజూరు అయినట్లు తెలిపారు. ప్రభుత్వ భవనాలను నిర్మించే కాంట్రాక్టర్‌లు నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, ఉప వైద్యాధికారి డాక్టర్ సమత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జయప్రకాష్, డిసిసి గంగా శంకర్, కాంగ్రెస్ నాయకులు అల్లే జనార్ధన్, నాగేశ్వర్ రావు, నరేందర్ రెడ్డి, రమేష్, రవి, చీల శంకర్, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులున్నారు.

# బోధన్ లో శ్రీ బీరప్ప ఆలయ ప్రథమ వార్షికోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ఉద్మిర్ గల్లీలో కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య 21దంపతులతో హెూమం స్వామివారి విగ్రహ ప్రాణప్రతిష్ఠపాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారి కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ మండలాల అధ్యక్షులు వీరయ్య, కే శంకర్, మేడి రవి, పట్టణ కురుమ సంఘం ప్రముఖులు పోశెట్టి, గంగాధర్, వినోద్, సతీష్, రాజు, గంగ కిషన్, సందీప్, సాయిలు, బోధన్ మండల గొర్రెల మేకల పెంపకాల సహకార సంఘం అధ్యక్షులు సిరిగిరి దేవరావు. మందర్న మాజీ సర్పంచ్ గంగాధర్ మండల వైస్ ఎంపీపీ గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలను సన్మానించిన బార్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఉర్దూ అకాడమీ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న ప్రొఫెసర్ అబ్దుల్ ఖవి, ఉర్దూ జర్నలిస్ట్ అహమద్ అలీ ఖాన్ లను నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అబ్దుల్ కని, నిజామాబాద్ ఉర్దూ జర్నలిస్ట్ మహమ్మద్ అలీ ఖాన్ లు శనివారం రోజు నిజామాబాద్ అసోసియేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా వారిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ అబ్దుల్ కవి ఉర్దూ పరిశోధన విమర్శ విభాగంలో నైపుణ్యం పొందిన సీనియర్ జర్నలిస్ట్ అహ్మద్ అలీ ఖాన్, ప్రొఫెసర్ అబ్దుల్ ఖవి సేవలు ఎనలేనివని కొనియాడారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు వారి వారి విభాగాల్లో ఇచ్చిందని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు ఆర్థిక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావు ప్రభుత్వ న్యాయవాది వెంకటరమణ గౌడ్, న్యాయవాదులు పులి జైపాల్, యూనిస్ ఖాన్ సంతోష్ నాగ్, రవి బాబు, శ్రీనివాస్, సురేష్, మంజిత్ సింగ్, అమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్‌ల సమస్యలు పరిష్కరించాలి



**హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్కల్ రోడ్డు ప్రభుత్వ స్కూల్ హాస్టల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా, అడిషనల్ కలెక్టర్ అకింత్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ యూనిట్ కమిటీ కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ న్యాల్కల్ రోడ్డు ప్రభుత్వ స్కూల్ హాస్టల్స్ నందు సరైన మరుగుదొడ్లు లేవని, అదేవిధంగా వాటర్ ట్యాపులు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అదేవిధంగా అక్కడ ఉన్న మూడు హాస్టళ్లకు సంబంధించి పర్యవేక్షణ కొరకు హాస్టల్ వాచ్ మెన్ సరిగ్గా పనిలో ఉండడం లేదని, ప్రహరీ గోడ కూడా సరిగ్గా లేకపోవడం వలన విద్యార్థులు రాత్రుళ్ళు బయటకు వెళ్తున్నారని దీనిని నియంత్రించాలని సంబంధిత శాఖ అధికారులకు గతంలో తెలియజేసిన ఫలితం మాత్రం మారలేదు అని అన్నారు. అలాగే ఈ హాస్టల్ కు వచ్చే దారిలో వీధిలైట్లు కూడా లేకపోవటం వలన కొన్నిసార్లు విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరించడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులతో తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ రెండిటి కమిటీ సభ్యులు రాకేష్, మహేష్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ విజేత ఆధ్వర్యంలో బాలసదన్‌లో దుప్పట్ల పంపిణీ

**ముఖ్యఅతిథిగా హాజరైన టీజీవో అధ్యక్షుడు అలుక కిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత (320డి) ఆధ్వర్యంలో నగరంలోని బాలసదన్ లోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత 320డి అధ్యక్షుడు, టీజీవో అధ్యక్షుడు అలుక కిషన్ విద్యార్థులకు దుప్పట్లు అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత సేవా కార్యక్రమంలో భాగంగా చలికాలంలో విద్యార్థులు చలి నుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ గా చిట్టి నారాయణ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి టీజీవో ప్రధాన కార్యదర్శి సంగం అమృత్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత సభ్యులు ఉమాకిరణ్, సంజీవ్, సతీష్, జహనాబ్, కపిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా కూకట్పల్లిలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ ముగింపు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సంబరాలు కార్యకర్తల్లో గొప్ప ఉత్సాహాన్ని నింపాయి. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి మూసాపేటలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించినా అవినీతికి పాల్పడినా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అందరూ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు కూకట్పల్లిలో స్థానిక నాయకత్వం బలంగా ఉందని అందరూ సహకరించాలని సూచించారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు సీఎం రేవంత్ రెడ్డి, అమలు చేసిన రైతు రుణమాఫీతో పాటు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియచెప్పడంలో కొంత వెనుకబడ్డామని ఇకనుంచి అలా జరగదని ప్రతి కార్యక్రమాన్ని ప్రతిగడపకు తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే కేటాయిస్తామన్నారు. రానున్న కార్పొరేషన్ పంచాయతీ ఎన్నికల్లో తాము ఘన విజయం సాధించబోతున్నామని రమేష్ ఆశాభావం వ్యక్తం కార్యకర్తలు రాహుల్ గాంధీ జిందాబాద్ రేవంత్ రెడ్డి, జిందాబాద్ కాంగ్రెస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ , అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, బ్లాక్ అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, మైనారిటీ నాయకులు యూత్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవదిలోనే పోయిన ఫోన్‌ను బాధితురాలికి అప్పగించిన బాలానగర్ పోలీసులు!

**బాలానగర్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఆనంద్, కృష్ణ ను అభినందించిన సీఐ నర్సింహా రాజు..**

**పోలీస్ లకు కృతజ్ఞతలు తెలియజేసిన భాదిత కుటుంబం..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అమీర్ పేట్ నుండి బాలానగర్ వరకు రాపిడో ఆటోలో ప్రయాణించిన మహిళ తన మోటారోలో ఏడ్జ్ 50 ఫోన్ ని తెలియకుండా ఆటోలో మర్చిపోయింది, తర్వాత గమనించిన బాధిత మహిళ మీనా, వెంటనే బాలానగర్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు పై స్పందించిన క్రైమ్ పోలీసులు ఆనంద్ అతని బృందం రాపిడో కాల్ సెంటర్ సహకారంతో ఓ గంట వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి ఆటో ను గుర్తించి బాధిత మహిళకు తన మొబైల్ ని బాలానగర్ పోలీసులు అప్పగించారు. కొద్ది గంటల వ్యవధిలోనే మొబైల్‌ను తిరిగి అందించడంపై ఆ మహిళతో పాటు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన బాలానగర్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఆనంద్, కృష్ణ ను సీఐ నర్సింహా రాజు అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఇఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని, భాదితులు పోలీస్ స్టేషన్ కి రాలేకపోయే పరిస్థితిలో ఉంటే సిఇఐఆర్ పోర్టల్ లో లేదా మీసేవలో కూడా అప్లై చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

# జిల్లా గ్రంధాలయ పరిషత్ చైర్మన్‌ను కలిసిన నరేష్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు

ప్రతినిధి గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ అవాయిస్ ను సంస్థాన్ నారాయణపురం యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్ కలిసి జిల్లా గ్రంథాలయ చైర్మన్గా నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ త్వరలో అన్ని మండలాలను సందర్శించి గ్రంథాలయాలను పరిశీలిస్తానన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-12-2024
4

# దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలి

**చట్టసభల్లో బిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్ డిమాండ్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించి బిసి కులాల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని బహూజన లెఫ్ట్ పార్టీ బహుజన కమ్యూనిస్టు-బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో డిసెంబర్ 14,15 తేదీలలో జరుగుతున్న బహుజన కమ్యూనిస్టు పార్టీ- బిఎల్ పి రాష్ట్ర ప్రథమ మహాసభల ప్రారంభానికి ముందు అశోక చక్రం సుత్తి కొడవలి తో కూడిన నీల్ లాల్ జెండాను ఆవిష్కరించిన అనంతరం మహాసభలను ప్రారంభించారు. ఈ మహాసభలకు బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎం గౌడ్, సబ్బని లతలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ దేశ జనాభాలో దాదాపు 65% ఉన్న బిసి కులాల ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ లాంటి చట్టసభలకు ఎన్నికైతేనే ప్రస్తుత అసమానతల దోపిడి వ్యవస్థ నుంచి అత్యంత సామాజిక అన్యాయానికి గురవుతున్న ఎంబిసిలు, సంచార జాతులు ఆర్థిక సామాజిక సాంస్కృతిక పరంగా విముక్తి చెందుతారని ఆయన అన్నారు. దేశ జనాభాలో దాదాపు 65% బిసి కులాల జనాభా ఉంటే అందులో మోస్ట్ బ్యాకవాడ్ క్లాసెస్ ఎంబిసి లు 39% ఉంటారని బీహార్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన ద్వారా వెల్లడైందని ఆయన గుర్తు చేశారు.

**బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య నిర్మాణం తోనే సమగ్రాభివృద్ధి.. దండి వెంకట్**

ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం నిర్మించడం ద్వారా మాత్రమే తెలంగాణ సమాజంలో 93% ఉన్న బహుజన శ్రామిక వర్గ ప్రజలకు సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) భావ సారూప్యత సోదర పార్టీలకు చెందిన నేతలు, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు, బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర రాష్ట్ర కోశాధికారి మారోజు సునీల్ కుమార్ రాష్ట్ర కమిటి సభ్యులు వడ్ల సాయి కృష్ణ, బి.హెచ్. కళా, అరుణ మహిమూద్, ఎం. అంజనేయులు, ఎం. అజయ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ కామన్ డైట్ మెనును ప్రారంభించిన పోచారం





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలకు గాను శనివారం బాన్సువాడ మండల పరిధిలోని బోర్లం మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో న్యూ కామన్ డైట్ మెనును ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. పాఠశాల మెస్ ను తనిఖీ చేసి కూరగాయలను, పప్పులను, వంట సామగ్రిని పరిశీలించారు. అనంతరం బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ,గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

# అంబటి వీరయ్య కి నివాళి అర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





స్వాతంత్ర్య సమరయోధులు అంబటి వీరయ్య కినివాళి అర్పించి కుటంబసభ్యులని పరామర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గప్రసాద్ ,పోట్ల నాగేశ్వరరావు,దొబ్బల సౌజన్య,మండల కాంగ్రెస్ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, పిఆర్డిఈ కుతంబాక శ్రీనివాస్ , విద్యుత్ డి ఈ నంబూరి రామారావు ,విద్యుత్ ఏడి తిలక్, మండల విద్యుత్ ఏఈ ఉమామహేశ్వరి, మండల ప్రాథమిక వైద్యాధికారి అల్తాఫ్ మండల వ్యవసాయ అధికారి మానస, సూపర్వైజర్లు కృష్ణారావు, జ్యోతి రత్న ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కాంగ్రెస్ నాయకులు నన్నక శ్రీనివాసరావు ,అంబటి ఆనందరావు ,కిలారి మనోహర్, కొండపల్లి శేకర్ రెడ్డి ,కూరపాటి కిశోర్, కన్నెబోయిన గోపి ,బందెల నాగర్జున, ముత్తినేని వెంకటేశ్వర్లు ,అంబటి రాంబాబు ,కొప్పల గోవిందరావు ,వెచ మంగపతిరావు ,కంభంవీరభద్రం ,కాంపల్లి శేషయ్య ,నారపోగు కొండలరావు, కన్నెబోయిన సీతారామయ్య ,కొత్తపల్లి బసవయ్య ,ఆలస్యం శ్రీను అలస్యం బసవయ్య,తొటకూరి ప్రగతి , తిరుపతి గోవిందరావు, కాండ్ర పిచ్చయ్య , గ్రామ , మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు ,స్థానిక విద్యుత్ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

# ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మట్టిపల్లి సైదులు**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు అయ్యేంతవరకు ప్రజా పోరాటం కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మట్టిపల్లి సైదులు అన్నారు శనివారం సిపిఎం మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ మండలం లో రెండవ రోజు బుర్కచర్ల, అప్పన్నగూడెం, గోల్ తండా, మేకల పాటి తండా గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ ఎస్ మండలంశెట్టి గూడెం, కోట పహాడ్, మోతే మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పై ఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు కంపెనీ వల్ల భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతులు పండించే పంటలు పూర్తిగా నాశనం అవుతాయని తెలిపారు దీంతో బంగార%శీ% పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే అధికార ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




వ్యవసాయ కార్మిక సంఘం బిఆర్ఎస్ , రైతు కూలీ సంఘం, మాజీ ప్రజా ప్రతినిధులు మద్దతుగా ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నిర్వహిస్తున్న పాదయాత్రకు కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సర్వారం మాజీ సర్పంచ్ మిక్కిలినేని పురుషోత్తరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్స మల్సూర్, మేకల శ్రీనివాస్, ఉప్పల మధు యాదవ్ , రైతు కూలీ రాష్ట్ర నాయకులు బాణాల వెంకటరెడ్డి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కాంపాటి శ్రీను,కిన్నెర పోతయ్య, జంపాల స్వరాజ్యం, గుగులోతు కృష్ణ నాయక్, కొండ భాస్కర్, నాయకులు వెలుగు మధు చేగువేరా, దాసరి వెంకన్న, జెర్రిపోతుల లక్ష్మమ్మ, కొండ సాలమ్మ, కొండ వెంకన్న, వాడగల సామ్రాజ్యం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకొన్న కార్పొరేటర్ మాధవరం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




యాదాద్రిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

# పోచారం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

డా. తుకారాం రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రిన్సిపాల్‌కు అకాడమిక్ కౌన్సిల్ మెంబెర్ గా నామినేటెడ్ పోస్ట్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని తన స్వగృహంలో శనివారండా. తుకారాం తోపాటునాయిబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కొండ విఠల్, సలహాదారు కొండ నారాయణ, బాల్యమిత్రులు అయ్యప్ప గురుస్వామి బెజగం శంకర్ , సిద్ధంశెట్టిసత్యనారాయణ తో మర్యాద పూర్వకంగా కలసి డా. తుకారాం ధన్యవాదములు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం అక్కడేఉన్నతెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ని కూడామర్యాద పూర్వకంగా కలసిడా. తుకారాం ఘనంగా సన్మానించారు. ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో బాన్సువాడ పట్టణనాయిబ్రాహ్మణ సేవాసంఘంప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

# బోర్లం గ్రామ మైనారిటీ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల కళాశాల ను శనివారం సందర్శించిన తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండ్రస్టిస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల రాజ్ పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం పెడుతున్న మెనూ ప్రిన్సిపల్ మరియు వార్డెన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .కిచన్ రూమ్ సరుకుల స్టోర్ రులను పరిశీలించి ప్రభుత్వం పెంచినమెనూచార్జీలను తప్పకుండాఫాలోఅయివిద్యార్థులకు సరైన నాణ్యమైన ఆహారం పెట్టాలనిప్రిన్సిపాల్నుఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నర్సింలు, బోర్లన్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,బోర్లమ్ రెడ్డి సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల పర్వారెడ్డి ,సయ్యద్ జలీల్, సయ్యద్ సులేమాన్ ,సయ్యద్ అమీన్ బొర్లం పార్టీ నాయకులు మన్నె చిన్న సాయిలు, మన్నె నాగభూషణం, తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఎం...!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రజా సమస్యల అధ్యాయనం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు గౌని వెంకన్న తెలిపారు. శనివారం ఈదుల పూస పెల్లి ఒకటో వార్డు వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌని వెంకన్న మాట్లాడుతూ ఈదుల పూస పెల్లి ప్రజలు అనేక సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విమర్శించారు. ఈదుల పూస పెల్లి పెద్ద గ్రామమైన ఇక్కడ స్మశాన వాటిక లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. సైడ్ కాలువలు శుభ్రపరచటలో మున్సిపాలిటీ విఫలమైందన్నారు. రోడ్లు సరిగా లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వీటిని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ, పల్ల ప్రభాకర్ రెడ్డి, పుట్ట సర్వేశ్వర్, బోయిని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహంనీ సందర్శించిన పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలోని నాగులవంచ సమీకృత సంక్షేమ బాలుర వసతిగృహం నీ సందర్శించి నూతన డైట్ చార్ట్ ను పరిశీలించిన మండల మండల ప్రత్యేక అధికారి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మండల అధికారులు కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్, జూనియర్ అసిస్టెంట్, నాగులవంచ గ్రామపంచాయతీ కార్యదర్శి బి.చిరంజీవి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-12-2024


## పట్టభద్రుల ఆత్మీయ కలయికలో రాజారామ్



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని సాయి కీర్తి జూనియర్ కళాశాలలో శనివారం పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ కలయికలో బారాస పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజారామ్ యాదవ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో బాన్సువాడ లోని ప్రైవేట్,ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు కళాశాలలయాజమాన్యం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్కోసంఅలాగే ప్రైవేటు అధ్యాపకులకు ఉద్యోగ భద్రత ,ఆరోగ్య భద్రత , పెన్షన్ సౌకర్యం కోసం పోరాటం చేస్తానని రాజారామ్యాదవ్హామీ ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో స్థానిక బారాస నాయకులు వార్డ్ సభ్యులు మాజీ మోచి గణేష్, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ప్రక్రియ పూర్తి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియకు నిజాంబాద్ జిల్లాలోని వివిధ స్కూల్ ల నుంచి సుమారు 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియను నిజాంబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘ అధ్యక్షుడు గంగమోహన్ చక్రవర్తి, నిజాంబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ఎంపిక పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 12 మంది క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు జనవరి నెల 27 నుంచి హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే 2వ ఆలిండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున పాల్గొనడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్, సంఘ సభ్యులు అవార్డు పార్క్ స్కూల్ కరస్పాండెంట్ బర్కుంటా బాబురావు, పీడీ లు రమణ, మాధురి, కిషోర్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.


## అయ్యప్ప స్వాములకు ఆల్పాహారం ప్రసాదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కూకట్ పల్లి వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణం నందు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి కరకమలములచే అయ్యప్ప స్వామి మాలదరించిన స్వాములకు ఆల్ఫాహారం ప్రసాదించారు, దాతలు చెన్నయ్య సురేందర్ రెడ్డి గురుస్వాముల మంచి స్వదుద్దేశంతో, కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి వారిని అభినందించి వారికి అయ్యప్ప స్వామి అష్టఆయురారోగ్యాలను ప్రసాదించి ఎల్లవేళల స్వామివారి దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు.

## న్యూ కామన్ డైట్ మెనూను ప్రారంభించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి..




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలకు గాను శనివారం బాన్సువాడ మండల పరిధిలోని బోర్లం రెసిడెన్షియల్ బాలికలపాఠశాలలో న్యూ కామన్ డైట్ మెనును ప్రారంభించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. అనంతరం పాఠశాల మెస్ ను తనిఖీ చేసి కూరగాయలను, పప్పులను, వంట సామగ్రిని పరిశీలించారు. అనంతరం బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలోబాన్సువాడపట్టణ ,గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థినిలు,పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మౌలిక సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**మెస్, కాస్మెటిక్ ఛార్జీలు 40% పెంచడం అభినందనీయం**

**విద్యార్థులకు అవసరమైన బుక్స్ ట్రస్ట్ నుంచి అందజేస్తా**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రభుత్వ వసతి గృహాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, వసతి గృహ విద్యార్థులకు చెల్లించే మెస్ ఛార్జిలలో సగం వాటా కేంద్ర ప్రభుత్వానిదేనని, మురికి కుపాలుగా ఉన్న సంక్షేమ హాస్టల్ లో కనీస మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. న్యాల్కల్ రోడ్ లోని పీఎఫ్ ఆఫీస్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అడిషనల్ కలెక్టర్ అంకిత్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గతంలో అర్బన్ లో వసతి గృహాలను సందర్శించిన సమయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, సాలి సాలని మెస్ ఛార్జిలతో విద్యార్థులు నష్టపోతున్నారని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. అందుకు అనుగుణంగా ఈ రోజు రాష్ట్రప్రభుత్వం వసతి గృహల డైట్ చార్జీలు 40% పెంచడం అభినందించదగ్గ విషయమే అయినా ప్రస్తుతం ఉన్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇంకో 20% పెంచే పునరాలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలనీ విజ్ఞప్తి చేసారు. గత ప్రభుత్వం హయాంలో సంక్షేమ హాస్టల్ల పరిస్థితి మురికి కుపాలుగా మారాయని, పురుగుల అన్నం తినాల్సిన పరిస్థితి ఉందని నేటికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి మార్పు లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఆహారకల్తీతో అనేక మంది విద్యార్థులు హాస్పత్రుల పాలు కావడం జరిగిందని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిజామాబాదు అర్బన్ లో ఉన్న వసతి గృహాలలో సరైన మౌలిక



వసతులు లేవని, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. వసతి గృహ విద్యార్థులకు బుక్స్ లేవని వార్డెన్, విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలుపగ తన ట్రస్ట్ ధ్వరా బుక్స్ అయ్యే మొత్తాన్ని చెల్లిస్తాని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్, హాస్టల్ ఉపాధ్యాయులు, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆశీర్వచనాలు అందించిన నందిని

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మండల పరిధిలోని నాగుల వంచ గ్రామ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి, బసవయ్య దంపతుల మనవడికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,కాంగ్రెస్ నాయకు లు కంభం వీరభద్రం ,ముత్తినేని వెంకటేశ్వరరావు, వెచ్చ మంగపతి రావు, ఆలస్యం శ్రీనివాస రావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజలో

**పాల్గొన్న సిఐ కే నరసింహ, బీసీ లీడర్ తెల్ల హరికృష్ణ..**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



అనంతుల సాయి కిరణ్ గంట స్వామి, అనంతుల వెంకన్న సునీత వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన సిఐ కే నరసింహ, బీసీ లీడర్ తెల్ల హరికృష్ణ అనంతుల సాయి కిరణ్ గంట స్వామి, అనంతుల వెంకన్న సునీత వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం బాలాజీ పెరల్స్, ఆదిత్య నగర్, ఆల్విన్ కాలనీ లో జరిగిన ఈ కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సీఐ కే నరసింహ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, చింతపంంటి భూమయ్య, సందీప్ ముదిరాజ్, ప్రకాష్ నేత, గోపి చారి, సత్యనారాయణ, నాయిని గోపి, భాస్కర్ చారి, క్రాంతి కుమార్, విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే ను విజయవంతం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




డిసెంబర్ 17న జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా నిజామాబాద్ లోని న్యూ అంబేద్కర్ భవన్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు తెలిపారు. శనివారం సంఘ కార్యాలయం లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ డే సందర్భంగా రెండు రోజులపాటు ఆటల పోటీలను రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెన్షన్ అనేది ప్రాథమిక హక్కుగా గుర్తించిన దినంగా డిసెంబర్ 17న దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పెన్షన్ అనేది ప్రమాదంలో పడిందని, దానిని కాపాడుకోవడం కోసం పునరకితం అవటం కోసం ఈ కార్యక్రమాన్ని నిజామాబాదులో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులందరూ డిసెంబర్ 17 న్యూ అంబేద్కర్ భవన్ కు ఉదయం 10:30 గంటలకు హాజరు కావాల్సిందిగా, సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బీన్ హందన్, జాతీయ పెన్షనర్స్ యూనియన్ నాయకులు, సంయుక్త, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో పెన్షనర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్ మోహన్, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా నాయకులు హమీదుద్దీన్, రాధా కిషన్, ప్రసాద్, సిర్ప లింగయ్య, డి. లక్ష్మీనారాయణ, మధు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం..

**జాతీయ లోక్ ఆదాలత్ లో 3600 కేసులు పరిష్కారం...**



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

రాజి మార్గమే రాజ మార్గమని బోధన్ మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్, న్యాయమూర్తి ఎస్. రవికుమార్ పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని కోర్టు సముదాయ భవనంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఏర్పాటు చేసిన జాతీయ లోక్ ఆదాలత్ లో 3600 కేసులు పరిష్కారమయి, కక్షిదారులకు ఒక కోటి ముప్పై లక్షల ఐదు వందల పది రూపాయలు చెల్లింపు, జరిమానా రూపంలో ఇరవై ఐదు లక్షల ఏడువందల ముప్పై రూపాయలు జమ కావడం జరిగిందని న్యాయమూర్తి రవికుమార్ తెలిపారు. బోధన్ కోర్టులో నాలుగు బెంచీల ద్వారా 149 కేసులను పరిష్కారం చేసి, కోటి 30 లక్షల 54,510 రూపాయలు కక్షిదారులకు చెల్లింపు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు (రెండవ తరగతి) 3,451 కేసులు పరిష్కారం చేసి జరిమానా రూపంలో ప్రభుత్వానికి 25 లక్షల 730 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. మొదటి బెంచ్ లో ఎస్.రవికుమార్, డాక్టర్ మధు సింగ్ న్యాయవాది, రెండవ బెంచ్ దేవన్ అజయ్ కుమార్, మారుతి రావు కన్నా న్యాయవాది, మూడవ బెంచి ఎం.పూజిత, సిహెచ్వి హనుమంతరావు న్యాయవాది, నాలుగవ బెంచి సాయి శివ, జి.కళ్యాణి న్యాయవాది పాల్గొన్నారు.

# వైద్యసిబ్బంది విధులకు ఆటంకం కల్గిస్తే కఠిన చర్యలు...

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే వైద్యుల పట్ల ప్రతీఒక్కరూ మర్యాదగా ప్రవర్తించాలని,వైద్యుల పట్ల దురుసుగా ప్రవర్తించి వారి విదులకు ఆటంకం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామని బోదన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం ఎడపల్లి ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్ ను ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఊపి ప్రారంబించారు. అనంతరం స్తానిక వైద్యులతో, అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రతీవిబాగానిన పరిశీలించి, ఇక్కడ వున్న సౌకర్యాలను ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇటీవల వైద్యులపై దాడులు చేయడం ఎక్కువైందని ఇలాంటి చర్యలకు ఇకనైనా స్వస్తిపలకాలని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వం నిరుపేదల కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పి వాటి ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలను మందులను అందిస్తుందని అన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు స్తానికంగా లబించే వైద్య సేవలే కాకుండా అత్యవసర మైన వైద్య సేవల కోసం జిల్లా కేంద్రంలోని పెద్దాసుపత్రికి తరలించడానికి ప్రభుత్వం ఎడపల్లి ప్రాదమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్ ను కేటాయించిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఈసౌకర్యం లేదని ప్రస్తుల ప్రభుత్వం అవసరాన్ని గుర్తించి 108 వాహనాన్ని



మంజూరు చేసిందన్నారు.ఈ సౌకర్యాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా స్తానిక వైద్య సిబ్బంది ఎంఎల్ఏను సన్మాణించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి, మెడికల్ డాక్టర్ షాహిస్తా ఫిర్దోస్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులిశ్రీనివాస్,మాజీ జడ్పి టీసి రజితయాదవ్,సింగిల్ విండో చైర్మన్ మల్కారెడ్డి, పార్టీ నాయకులు కామప్ప, బిల్లా రాంమోహన్, లింగం,కరుటూరి నారాయణ, రత్నాకర్ రెడ్డి, రంజిత్, బొబ్బిలి శ్రీను,జహీర్,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
15-12-2024



# ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు...






### రాష్ట్ర అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందని,గురుకుల పాఠశాలలపై జరిగే అసత్య ప్రచారాలను విద్యార్థుల తల్లి తండ్రులు నమ్మ వద్దని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు.రాష్ట్ర అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ తో కలిసి ఆయన శని వారం ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.డైట్, కాస్మోటిక్ చార్జీలను ప్రస్తుత ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచి ఇచ్చిందని ఆయన తెలిపారు. పేద విద్యార్థుల అవసరాలనుగుర్తించిన ప్రభుత్వం వారికి మరింత సహాయ పడాలనే ఉద్దేశ్యంతో ఈ చార్జీలను పెంచిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది ఇంకా చదువు పట్ల వెనుకబడి ఉన్నారని, కల్పిస్తున్న అవకాశాలనుసద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని సూచించారు. బోధన్ కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూర అయిందని త్వరలో వీటి పనులు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు చదివే లక్ష్యంగా పనిచేయాలని, పోటీ తత్వంతో ముందడుగు వేయాలని సూచించారు.రాష్ట్ర అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ తో కలిసి ఆయన డైట్ మెనును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థుల



తల్లితండ్రులు విద్యార్థులతో కలిసి బోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్, జడ్పి హైస్కూల్ ప్రదానోపాద్యాయుడు సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆలస్యం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం శ్రీనివాసరావు ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ మృతికి సంతాపం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



జాన్కంపేట్ సొసైటీ డైరెక్టర్ బండారి లక్ష్మణ్ ఇటీవల హఠాత్తుగా మృతిచెందారు.ఈక్రమంలో సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్,డైరెక్టర్లు సంఘ సిబ్బంది కలిసి మృతుడు బండారి లక్ష్మణ్ గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం సొసైటీలో మృతుడు బండారి లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు.

## దక్షిణ మధ్య రైల్వే ఎన్నికల్లో ఎస్సిఆర్ఎంయు విజయ ఢంకా

### ప్రతి కార్మికుడి కృషి వల్లనే ఎన్నికల్లో విజయం

### యూనియన్ జోనల్ కార్యదర్శి డిఎస్ శంకర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




దక్షిణ మధ్య రైల్వే లో జరిగిన ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్సిఆర్ఎంయు) భారీ మెజార్టీతో విజయ ఢంకా మోగించింది. యూనియన్ భారీ విజయంతో యూనియన్ నాయకులు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఆవరణంలో గురువారం టపాసులు పేల్చి, ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జోనల్ కార్యదర్శి డిఎస్ శంకర్ రావు మాట్లాడుతూ, సికిందరాబాద్ జోనల్ మొత్తం యూనియన్ పూర్తి మెజార్టీతో ఉందన్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు ఓటు వేసిన ప్రతి ఒక్క కార్మికుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, హక్కుల సాధన కోసం యూనియన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని స్పష్టం చేశారు. బెల్లంపల్లి బ్రాంచ్ లో సైతం యూనియన్ చేసిన కృషి వలనే కార్మికులు ఎక్కువ మేరకు యూనియన్ కు ఓటు వేసి, విజయాన్ని అందజేశారని తెలిపారు. యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్, యాక్టివ్ సభ్యులు, మహిళా యూత్ సభ్యులు కృషి మూలంగానే బెల్లంపల్లి బ్రాంచ్ లో అధిక ఓట్లు సాధించడం సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు, సాంబాశివుడు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇరువురు నిందితుల అరెస్టు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్లంపల్లి రైల్వే స్టేషన్ నుండి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న పెద్దపల్లి లోని అమర్ నగర్ కు చెందిన ఎండి జావీద్(21), పెద్దపల్లి లోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఎండి సల్మాన్(22) లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 80 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం పంచనామ నిర్వహించి, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మిన, తీసుకున్న, సరఫరా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిండిగిర్నిల ధరలు పెంపు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండల, పట్టణ వ్యాప్తంగా పిండిని పట్టే ధరలు పెంచుతున్నామని పిండి గిర్నిల యజమానులు తెలిపారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ధరలు పెంచుతున్నట్లు నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసరాలు ధరలతో ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పిండి గిర్నీల ధరలు పెంచలేదన్న గుర్తు చేశారు. ధరల పెంపు విషయంలో మరల ఐదేళ్ల వరకు ధరలు పెంచబోమని స్పష్టం చేశారు. మండల, పట్టణ ప్రజలు తమ పరిస్థితిని అర్థం చేసుకొని, మంచి మనస్సుతో ఆదరించాలని కోరారు. తప్పని పరిస్థితిలోనే ధరలు పెంచుతున్నామని, అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెండి గిర్నిల యజమానులు సెల్వాద్రి శేషగిరిరావు, భోగి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కురుమలంతా ఐక్యంగా ఉండాలి





### కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కురుమలంతా ఐక్యంగా ఉండాలని, అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు గుంట శ్రీశైలం తెలిపారు. శనివారం హైదరాబాద్ కోకోపేటలో నిర్వహించు కురుమల భారీ బహిరంగ సభకు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, నేడు హైదరాబాద్ లో దొడ్డి కొమురయ్య భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. ఎగేటి మల్లేశం ఆధ్వర్యంలో హైదరాబాద్ కోకాపేట్ లో జరిగే సభకు సుమారు 500 మంది తరలి వెళ్తున్నామన్నారు. కురుమలంతా ఐక్యంగా ఉండి, తమ హక్కుల సాధన కోసం ఒక తాటిపైకి వస్తేనే అభివృద్ధి చెబుతారని చెందుతారని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో జరిగే భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు/ దొడ్డి కొమురయ్య భవనంతో పాటు ఇంజనీరింగ్ కళాశాలను సైతం ప్రారంభిస్తా రని, పేద పిల్లలకు కురుమ విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, వారి భవిష్య త్తుకు బంగారు బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏనుగుల బీరయ్య,జిల్లా నాయకులు వేనంక శ్రీనివాస్, కొంగొండ మధు, వేనంక కుమార్, కోరే రంజిత్, ఎల్కాపల్లి వెంకటేష్, కట్ల చంద్రశేఖర్, దొడ్డి శ్యామ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## చదువుతో భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చు

### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చునని, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన మెను పట్టిక విధానంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు, మోడల్ పాఠశాలలో కామన్ మెను కార్యక్రమం అమలులో భాగంగా శనివారం ఆయన ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి జిల్లా కేంద్రమైన మంచిర్యాల్ పట్టణంలోని బైపాస్ రోడ్లో గల పోస్ట్ మెట్రిక్ ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి, అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ, మంచి నడవడికతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు, మంచి విషయాలు శ్రద్ధగా విని, మంచిగా చదువుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతూ, పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశుభ్రత విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధిలో అట్టడుగు స్థానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీకి పాలకవర్గం లేకపోవడంతో పట్టణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందక, అభివృద్ధిలో అట్టడుగు స్థాయిలో ఉందని జనసేన పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు, చెన్నూరు నియోజకవర్గ నాయకులు ఆవుల సాగర్ ఆరోపించారు. పట్టణంలోని పలు సమస్యలపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డిఈ సుమతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీకి పాలకవర్గం వస్తే తప్ప పట్టణం అభివృద్ధికి నోచుకోదని వాపోయారు. పట్టణం, ఊరు మందమర్రి పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆవల శ్రావణ్ కుమార్, మేకల పవన్ కళ్యాణ్, కోటపల్లి అజయ్, రాజమొగిలి, కొంగ రవి లు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (15-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/15/2024 5:41 AM Page 7

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-12-2024



## తొలగించిన కన్వియన్స్ డ్రైవర్ ని వెంటనే విధులోకి తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి మందమర్రి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో కన్వేయన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్న సంతోష్ అనే డ్రైవర్ ను టెండర్ మారిందనే నెపంతో విధుల నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కన్వేయన్స్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) నాయకుడు కాజీపేట రాజేశం డిమాండ్ చేశారు. శనివారం శ్రీరామ్ జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముందుగా కన్వేయన్స్ డ్రైవర్ సంతోష్ కు శ్రీరాంపూర్ ఓసిపి కన్వేయన్స్ డ్రైవర్లు మద్దతు తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి సంస్థలో ఎంతో నమ్మకంతో పనిచేస్తున్న కార్మికున్ని ఎలా తీసివేస్తారని అధికారులను ప్రశ్నించారు. కంపెనీ పరంగా డ్రైవర్ కు ఉండాల్సిన మెడికల్, విటిసి, సీఎంపిఎఫ్ నెంబర్ తదితర నిబంధనల ప్రకారంగా పనిచేస్తున్న డ్రైవర్ ను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అకారణంగా తొలగించడం ఆ కుటుంబాన్ని రోడ్డున పాలు చేయడమే అవుతుందని ఆరోపించారు. అధికారులు సానుకూలంగా స్పందించి, తొలగించిన డ్రైవర్ ను వెంటనే వీధిలోకి తీసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో డ్రైవర్ కు మద్దతుగా కన్వియన్స్ డ్రైవర్లు అందరు నిరసన, ఆందోళన పోరాటాల్లో పాల్గొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, సురేష్, రాజకుమార్, సల్లూరి సురేష్, వినయ్, మల్లేష్, కుమార్ లు పాల్గొన్నారు.

## సెన్సార్ బోర్డు సభ్యురాలుగా భవాని

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో కొత్త సెన్సార్ బోర్డు ఏర్పాటు అయిన నేపథ్యంలో బోర్డు సభ్యురాలుగా సామాజిక సేవా సంస్థ గౌరవ అధ్యక్షురాలు కళ్లెపు భవాని నియమితులయ్యారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్రంలో మహిళలు, బాలల హక్కుల పై ప్రజలను చైతన్య పరుస్తూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తూ, సామజిక సేవ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ రంగంలో భవాని ముందున్నారు. ఈ సందర్భంగా కళ్లెపు భవాని శనివారం విలేకరులతో మాట్లాడుతూ, తన నియామకం పట్ల మినిస్ట రి ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ తోపాటుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సినిమాటోగ్రఫీ చట్టాలను పాటిస్తూ, విధులు నిర్వహిస్తానన్నారు. కాగా కమిటీ సభ్యులు ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతుండగా ప్రతి ఎగ్జామింగ్ కమిటీలో ఉన్నత స్థాయి అధికారి తోపాటు నలుగురు సభ్యులు ఉండటం వారిలో ఇద్దరు మహిళలు తప్పనిసరి ఉండాల్సి ఉండగా, సామాజిక సేవకురాలు కళ్లెపు భవాని బోర్డు సభ్యురాలుగా నియమించడంతో తెలుగు రాష్ట్రాల మహిళలు, చిన్నారులు స్వచ్ఛంద సేవా సంస్థలు ఆనందం వ్యక్తం చేశారు.

## పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్ష ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో పట్టణంలో డిసెంబర్ 15, 16 న పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల తహాశీల్దార్ సతీష్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రూప్- 2 పరీక్షలు నేపథ్యంలో పరీక్ష కేంద్రం సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉందన్న ప్రజలు ఎవరూ గుమిగూడ వద్దని సూచించారు. పరీక్షలు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్న టాస్క్ పోర్స్ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న ఆరు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ పోర్స్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది జిల్లాలోని నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కార్నర్ వద్ద మంచిర్యాల నుండి చెన్నూరు వైపుగా వెళ్తున్న ఆటో (టిఎస్ 15 టివి 2214) ద్వారా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని, ఆటోల తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు 18 వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ మేరకు నిందితుడు ఎన్టీఆర్ నగర్ చెందిన వానరాసి అశోక్ పై కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం నస్పూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారని తెలిపారు.

## అన్ని వర్గాలకు ప్రభుత్వం సమన్యాయం పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో దొడ్డి కొమరయ్య కురుమ సంఘం భవన ప్రారంభోత్సవానికి వెళ్తున్న వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగుల గంగారం, ప్రతినిధులు నర్సు గౌండ తో పాటు నాయకులు సురేష్ గుప్తా, ఎరవాల కృష్ణారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.



## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కనీస వేతనాలను రూ.26 వేల పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ ను కనీస వేతనాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం 26వేల రూపాయలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు. స్థానిక తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆ స్కూల్ గేట్ ముందు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ గత 18 ఏళ్ల నుండి కస్తూర్బా గాంధీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ ను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ చట్టబద్ధ హక్కులు లేకుండా నిరాకరిస్తున్నారని తక్షణమే కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కేవలం రూ.9750లుగా వేతనం చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని కనీస వేతనాల జీవోల ప్రకారం కూడా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ధరలతో పోల్చుకున్నప్పుడు మహిళా కార్మికుల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలన్నారు. కనీస ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని దీనితో మహిళా కార్మికులు మానసిక ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. స్కావెంజర్,స్విపర్ మాస్కులు, బ్లౌజులు, రక్షణ పరికరాలు ఇవ్వకుండా వారి అనారోగ్యాలకు గురిగావడానికి కారణం అవుతున్నారన్నారు. కస్తూర్బా గాంధీ స్కూల్స్ ని ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేసి సిబ్బందిని నియమించకపోవడంతో ప్రస్తుతం ఉన్న మహిళ కార్మికులపై తీవ్ర పనిభారం, ఒత్తిడి పెరిగిందని అన్నారు. మహిళా సంక్షేమం గురించి పెద్ద ఎత్తున ఆర్భాటాలు చేసే ప్రభుత్వాలు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల బాధలను ఎందుకు గుర్తించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నసీమా, రేణుక,శోభ,వెంకటక్ష్మి, మహిబు తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి నాన్ టీచింగ్ వర్కర్లకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కేజీబీవీ కస్తూర్బా మోడల్ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి నాన్ టీచింగ్ వర్కర్లకు చట్టబద్ధ హక్కులు కల్పించి, వారికి 25 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని ఐఎఫ్టియు జిల్లా నాయకుడు ఎండి జాఫర్ అరుణ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాఫర్ అరుణ మాట్లాడుతూ, కేజీబీవి నాన్ టీచింగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, రక్షణ కల్పించాలని, కాంట్రాక్ట్, ఔవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, అందరిని పర్మనెంట్ చేయాలని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మృతి చెందిన వారికి 25 రూపాయలు ఎక్స్ గ్రేషియా, వారి కుటుంబంలో కొరకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వీక్లీ ఆఫ్ లు కచ్చితంగా అమలు చేయాలని, పార్ట్ టైం వారిని ఫుల్ టైం ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఏఎన్ఎంలకు మూడు రోజుల నైట్ డ్యూటీలు రద్దు చేసి, రెండవ ఏఎన్ఎం లను నియమించాలని, కేజీబీవీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీలో పని చేసిన వారికి ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ ఇవ్వాలని, రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్వీపర్, స్కావెంజర్లకు గ్లౌజులు, మాస్కులు తదితర రక్షణ సౌకర్యాలు కల్పించాలని, బ్లీచింగ్ పౌడర్, యాసిడ్, చీపురు విధిగా అందజేయాలని, అకౌంటెంట్లకు టిఏ, డీఏ లు ఇస్తూ వారిని సీనియర్ అసిస్టెంట్లుగా గుర్తించాలని, ప్రతి పాఠశాలకు కేర్ టేకర్, ఒక వాహనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాన్ టీచింగ్ కార్మికులు స్వర్ణలత, తిరుమల, రాజేశ్వరి, స్వరూప లు పాల్గొన్నారు.

## నాణ్యత పాటిస్తూ, లక్ష్యాలు సాధించాలి

### రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

### సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్ బలరామ్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నాణ్యత తగ్గినట్లయితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ, రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ, వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని తెలిపారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత ఉందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, జి వెంకటేశ్వర్ రెడ్డి, కో-ఆర్డినేషన్ జనరల్ మేనేజర్ ఎస్డిఎం సుభాని, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## నకిలీ నోట్ల తయారీ ముఠా అరెస్టు..



- పట్టుబడిన వారిలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇదరు వ్యక్తులు..
- రూ.56 లక్షల నకిలీ నోట్లు,
- నోట్ల తయారుకి సంబంధించిన సామగ్రి స్వాధీనం..
- జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లా నకిలీ నోట్ల తయారీముఠాను కామారెడ్డి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.56లక్షల నకిలీ కరెన్సీ, నోట్ల తయారీకి ఉపయోగించిన సామగ్రిని సీజ్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ శనివారంవెల్లడించారు. ఈనెల 13వ తేదీన బాన్సువాడ పోలీసులు కొయ్యగుట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని చూసి ఓ కారులోని వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకుని తనిఖీ చేయగా కారులో రూ.30లక్షల నకిలీ కరెన్సీ పట్టుబడగా, అందులోని ముగ్గురు వ్యక్తులు కడపత్రి రాజగోపాల్, కొలవార్ కిరణ్ కుమార్, రమేశ్ గౌడ్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. రాజగోపాల్ కర్ణాటకకు చెందిన హుస్సేన్ పీరాతో కలిసి నకిలీ నోట్లు తయారు చేసేందుకు పెట్టుబడి పెట్టి, తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్, మహారాష్ట్రకు చెందిన వ్యక్తులతో ముఠా ఏర్పాటు చేశారు. బోయిన్ పల్లిలోని అంటిలియా అపార్ట్ మెంట్ లోని పెంట్ హౌస్ ను నెలకు రూ.లక్ష చొప్పున అద్దె చెల్లిస్తూతీసుకున్నారు. అందులోనే నకిలీ నోట్లు తయారు చేసి చలామణి చేస్తున్నారు. మొత్తం రూ.60లక్షల విలువైన నకిలీ కరెన్సీని తయారు చేశారు. అందులో నుంచి రూ.3లక్షల నకిలీ కరెన్సీని బిచ్కుందకు చెందిన కిరణ్ కుమార్, బాన్సువాడకు చెందిన రమేశ్ గౌడ్ కు చలామణి నిమిత్తం ఇచ్చారు. వారు నకిలీ కరెన్సీని చలామణి చేయడంతో 13వ తేదీన రాజగోపాల్ మరో రూ.30లక్షల నకిలీ కరెన్సీ నోట్లు పట్టుకొని నిందితులను అదుపులో తీసుకొని విచారణ చేపట్టినట్లు వారు పేర్కొన్నారు .

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-12-2024
8

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు, ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సామాజిక ఉద్యమ నేత మందకృష్ణమాదిగనాయకత్వంలో ముప్పై ఏళ్ల మాదిగల పోరాటం సుప్రీంకోర్టు తీర్పు ద్వారావిజయం సాధిస్తే దాని అమలుకు అడ్డు పడుతూ కొంతమంది స్వార్ధ పర సంపన్న మాల వర్గాలు కుట్రలు చేస్తున్నారని ఎంతమంది అడ్డు వచ్చినా వర్గీకరణ ఆగదని అందుకు యావత్తు మాదిగ జాతి సిద్దం కావాలని పిలుపునిస్తున్నాం. దేశం లో ప్రపంచంలో తమ హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలుజరిగాయి,జరుగుతున్నాయి.కానీ సోదర కులాల కు హక్కులు వద్దు అనే ఉద్యమాన్ని మాల సంపన్నులు చేస్తున్నారని దీనిని యావత్తు సమాజం గమనిస్తున్నదని మీ గుర్తు చేస్తున్నాం. బాన్సువాడ నియోజకవర్గలోని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, యువకులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం అని ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎర్కొన్నారు .బాన్సువాడ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు సామెల్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు వెంకటస్వామిమాదిగలుపాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్నాయకులు గరుగల్ల బాలరాజు మాదిగ, సాయిలు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్క సాయి మాదిగ, టేకుల సాయిలు మాదిగ, డి. సాయిలు మాదిగ, ఎడ్ల విట్టల్ మాదిగ, తదితరులు, పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ సందర్శించిన ఎమ్మార్వో దయానందం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40%%ఒ% కాస్మోటిక్ చార్జీలు 200% పెంచిన నేపథ్యంలో తుంగతుర్తి లోని ఎస్సీ బాలికల పాఠశాలను సందర్శించి డైట్ కాస్మోటిక్ మెనూ ను అడిగి తెలుసుకున్న తుంగతుర్తి తాహసిల్దారు. వారు మాట్లాడుతూ మెనూ సక్రమంగా అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వంటలు మంచిగా వండుతున్నారా లేదా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మార్వో ఆధ్వర్యంలో హాస్టల్ వార్డెన్ మారతమ్మ పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించి పిల్లలతో కలిసి భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పోతురాజు వెంకన్న,కత్తుల నరేష్, శేఖర్, దున్నపోతుల కృష్ణ, వెంకటమ్మ, లలిత, జ్యోతి, యాకలక్ష్మి, పోతురాజు నాగమణి, హాస్టల్ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## గురుకుల పాఠశాలల పేరెంట్స్ కమిటీలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకుల పాఠశాలల కాస్మోటిక్ చార్జీలు మెస్ చార్జీలు పెంచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తుంగతుర్తి మండలంలోని బాలుర గురుకుల పాఠశాల లో మెస్ కాస్మోటిక్ చార్జీల పెరుగుదల కరపత్రిక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సోమని , కృష్ణ , ఉపాధ్యాయులతో పాటు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు వంగాల వెంకన్న లు మాట్లాడుతూ.... గత ప్రభుత్వం విద్యార్థులకు మెస్ చార్జీలు తక్కువగా చెల్లించేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల బలోపేతం కోసం మౌలిక సదుపాయాలు చేస్తున్నారన్నారు. ఇందులోహొభాగంగా విద్యార్థులకు మంచి విద్య తో పాటు అన్ని వసతులు మంచిగా సమకూరేలా ఉండాలని భావించినందుకు రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో రుణపడి ఉన్నారని సూచించారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించినప్పుడే సమాజ పురోగతి సాధ్యపడుతుందని అన్నారు. తదనంతరం పాఠశాల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళపై చిరుత దాడి

## తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

బజార్హత్నూర్: ఆదిలాబాద్ జిల్లా, బజార్హత్నూర్ మండలం, డేడ్రా గ్రామంలోని ఒక మహిళపై చిరుత పులి దాడి చేసింది. గ్రామానికి చెందిన అర్క భీంబాయి శనివారం ఉదయం 5 గంటల సమయంలో గ్రామ శివారులో బహిర్భూమికి వెళ్తున్న క్రమంలో చిరుతపులి దాడి చేసిందని స్థానికులు తెలిపారు. ఆమె ముఖంపై కుడి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆటోలో ఆమెను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించారు. ఎఫ్‌బిఓ తిరుపతి ఆరోగ్య కేంద్రానికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు. బాధితురాలికి అటవీ శాఖ నుండి తక్షణ సహాయం కింద రూ.10వేల ఆర్థిక సహాయం చేసినట్లు ఎఫ్‌ఎస్ఓ ప్రవీణ్ తెలిపారు.

# ప్రజాపాలనలో దళిత పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

- ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా అమలుపరుస్తాం.
- ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్య ఇచ్చాం
- ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశంలో న్యాయ పరమైన చిక్కులు తలెత్తకుండా కమిషన్ వేశాం
- 60 రోజుల్లో నివేదిక తెప్పించుకుంటాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల కన్నా మాదిగ సామాజిక వర్గాలకు అనేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాదులో గ్లోబల్ మాదిగ డే 2024 ను జూబ్లీహిల్స్ లోని దస్పల్ల హెూటల్లో గ్లోబల్ ఇంటలెక్చువల్ ఫోరం మాదిగ చమార్ అనుబంధ కులాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. తన రాజకీయ ప్రస్థానంలో మాదిగ సామాజిక వర్గం పాత్ర ఎంతగానో అభినంద నీయమైనదని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో నెలకొని ఉన్న సమస్యల కన్న జటిలమైన సమస్య, అయినప్పటికీ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని సీఎం వెల్లడించారు. మాదిగ సామాజిక వర్గం వాదనలో బలమున్నదని, మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలన్న ఆలోచన మా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని గతంలో చెప్పామని, ఈ మేరకు సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న మాదిగ ఉప కులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించేందుకు తాము రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, న్యాయవాదులను కూడా నియమించామని తెలిపారు. సుప్రీంకోర్టులో తమ ప్రభుత్వం గట్టి వాదనలో గెలిపించేందుకు కీలక పాత్ర పోషించేందుకు ప్రఖ్యాత న్యాయ నిపుణులను నియమించి, ప్రధాన పాత్ర పోషిస్తున్నామని వివరించారు, సుప్రీంకోర్టు తీర్పును రాగానే తప్పకుండా అమలు చేస్తామని శాసనసభ వేదిక ద్వారా తమ ప్రభుత్వం స్పష్టం చేశామని తెలిపారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా అధ్యయనం చేసేందుకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గం ఉప సంఘాన్ని వేశామని, ఈ ఉప సంఘం 60 రోజుల్లో తన నివేదిక అందజేయనున్నదని ముఖ్యమంత్రి వివరించారు. ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ ను కూడా నియమించామని, మరో వారం రోజుల్లో తమకు నివేదిక అందనున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తన సీఎం ఓ పేశీలో మాదిగ వర్గానికి చెందిన వ్యక్తి ఉండాలాన్న అభిలాషకు అనుగుణంగా డాక్టర్ సంగీతాను నియమించుకున్నామని తెలిపారు. పది సంవత్సరాల కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైస్ ఛాన్సలర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించామని, విద్యా కమిషన్ మెంబర్ గా ఉన్నత విద్యాశాఖలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇచ్చామని అన్నారు. సిల్క్ యూనివర్సిటీ బోర్డ్ డైరెక్టర్ గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికిని నియమించామని వెల్లడించారు. మాదిగ సామాజిక వర్గం వారు అడగకముందే అన్ని వర్గాల కంటే తమ ప్రభుత్వం అధిక అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వంమని అన్నారు. తమ ప్రజా పాలన ప్రభుత్వం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగనివ్వదని హామీ ఇచ్చారు. న్యాయం చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తుందని, మీకు భవిష్యత్తులో న్యాయం చేసే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. గ్లోబల్ ఇంటెలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగ చమార్ ఇతర అనుబంధ కులాలు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ మాదిగ డే 2024 కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, తెలంగాణ రాష్ట్ర దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య,దళిత పారిశ్రామిక వేతల అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చందడోలు బాబురావు. ఎంఎస్ఏబి అధ్యక్షులు అధ్యక్షులు యాదన్న, మెదక్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్, డి. శైలజలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రజల సౌకర్యార్థం వైకుంఠధామం ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ పరిధిలో వైకుంఠధామం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్ లో వైకుంఠధామం ఏర్పాటుపై నిర్వహించిన కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణ ప్రజల సౌకర్యం కోసం మున్సిపల్ పరిధిలోని గోదావరి నది తీరంలో వైకుంఠధామం ఏర్పాటు కొరకు 4 ఎకరాల భూమిని గుర్తించి, పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వైకుంఠధామం నిర్మాణం కొరకు 4 కోట్ల 42 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, తదుపరి అవసరం మేరకు నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల సౌకర్యం కోసం అధునాతన ఏర్పాట్లతో వైకుంఠధామం నిర్మించడం జరుగుతుందని, నీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైకుంఠధామం నమూనాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం...!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి






మండలం ఎస్సీ హాస్టల్లో ఒకే విధమైన డైట్ ప్లాన్ ను శనివారం తహసిల్దార్ మహబూబబి అలీ, ఇంచార్జ్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఆరోగ్యం పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా విద్యా తెలంగాణగా రూపొందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్ల డైయి ట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నరు. అనంతరం విద్యార్ధులతో కలసి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం : కవిత

(మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణ అస్తిత్వంపై శనివారం నాడు తెలంగాణ జాగృతి సంస్థ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ, మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదు కాబట్టి సిఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారని విమర్శించారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లుంటుందని అన్నారు. అందరం కలిస్తేనే ఒక అందమైన బతుకమ్మ అవుతుంది అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ అని, అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృధ్భావం ఎలా కనిపిస్తుంది ..? అని ప్రశ్నించారు. మహిళలు జరుపుకునే బతుకమ్మను ముఖ్యమంత్రి అవమానించిన విషయం సోనియాగాంధీకి తెలిసిందా లేదా..?.. లేదంటే ఆమె సమ్మితితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజాన్ని అవమానిస్తున్నారా అన్నది సోనియాగాంధీ తెలంగాణ సమాజానికి చెప్పాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. ప్రియాంకా గాంధీ కేరళ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు కాబట్టి అక్కడి చీర కట్టుకొని పార్లమెంటులో మాట్లాడారని, మరి తెలంగాణ సిఎం బతుకమ్మను అవమానం చేస్తూ తెలంగాణ తల్లి చేతుల్లోని బతుకమ్మను మాయం చేశారని, దీనికి ప్రియాంకా గాంధీ మద్దతిస్తున్నారా..? అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వచ్చి గ్యారంటీ కార్డులపై సంతకాలు చేసి తెలంగాణ ప్రజలను గౌరవిస్తామని చెబితే ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లు చేశారని అన్నారు. బిసి వర్గాలకు చెందిన మహేశ్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడిగా ఉన్నా కూడా బహుజనులను కించపరిచే విధంగా మాట్లాడిన ఎంఎల్‌ఎపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాణాకలాన్‌లో ఘనంగా దత్త జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలోని మాణిక్ ప్రభు మఠంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.గత 137 సంవత్సరాల క్రితం నిర్మించిన మఠంలో ప్రతి సంవత్సరం పౌర్ణమికి ఒకరోజు ముందు దత్త జయంతి నిర్వహించడం ఆనవాయితీ.137 సంవత్సరాల క్రితం సాయిని నరసింహులు అనే వ్యక్తి మాణిక్ ప్రభు యోగిపై రచనలు, కీర్తనలు చేసి మానిక్ ప్రభు యొక్క పాదుకలను గ్రామంలో ఏర్పాటు చేయడంతో అప్పటినుండి మార్గశిర మాసం శుద్ధ చతుర్దశి రోజున దత్తాత్రేయుని జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.ఈమేరకు భక్తులు దత్తాత్రేయుని పల్లకిలో ఉంచి గ్రామంలో ఊరేగించి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరంమఠంలో ఏర్పాటు చేసిన నామకరణ మహెూత్సవంలో దత్తాత్రేయున్ని ఉయ్యాలలో పడుకోబెట్టి నామకరణ మహెూత్సవం నిర్వహించారు. అయితే సంతానం కలగని మహిళలు దత్తాత్రేయున్ని ఒళ్ళో ఉంచుకుంటే సంతానం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం, దీంతో సంతానం లేని దంపతులు దత్తాత్రేయున్ని ప్రతిమను ఒళ్ళో పెట్టుకొని సంతానం ప్రాప్తించాలని మొక్కులు మొక్కుకున్నారు.అలాగే చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గీతా యజ్ఞం నేటితో పూర్తికానుండగా నేడు ముగింపు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సూరకిరణ్,గ్రామస్తులు,యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
15-12-2024
9

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్







మండల కేంద్రంలో భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించారు. శనివారం 20 కోట్ల 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ముష్టికుంట్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ముష్టికుంట్ల గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 19. 45 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.మండల తహసీల్దార్ కార్యాలయం పక్కన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్త్రీ టీ పాయింటును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు.బోనకల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చేరుకోన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ, పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. కామన్ డైట్ మెనూ కార్యక్రమం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులతో ప్రజా ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు.గురుకుల పాఠశాలలో హెల్తీ డైట్ ఫుడ్ అందిస్తున్నందుకు ప్రజా ప్రభుత్వానికి పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థుల వసతులు డైట్ చార్జీల పెంపు గురించి పట్టించుకోని గత బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు హాస్టల్స్ బాగోలేవని, భోజనం సరిగా లేదని మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతిన్నది మీ వల్లనే అన్న సోయి తప్పి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హెచ్చరించారు. నెలల తరబడి గురుకుల పాఠశాలలో హాస్టల్స్ బిల్లులు చెల్లించకుండా పెండింగ్లో పెట్టడం వల్ల నాసిరకం ఆహారం తినడం వల్లనే విద్యార్థులు ఆరోగ్యాలు దెబ్బతిన్నాయని హితవు పలికారు,డైట్ చార్జీలు పెంచితే పౌష్టికాహారం తినడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేవారు. ఆ పరిస్థితి లేకుండా చేసింది గత బిఆర్ఎస్ పాలకులే అని అన్నారు. గత పది సంవత్సరాలు డీఎస్సీ నోటిఫికేషన్ వేయకుండా విద్యా వ్యవస్థను టిఆర్ఎస్ పాలకులు అస్తవ్యస్తము చేస్తే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ వేసి 11, వేల మంది ఉపాధ్యాయులను నియామకం చేశామని, మరో 6 వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేయడానికి త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామన్నారు.56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదన్నారు. తెలంగాణలో చదువుకున్న ప్రతి బిడ్డకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలన్నది ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని,నేటి బాలలే రేపటి పౌరులని తెలంగాణ భవిష్యత్తుకు పునాదులు వీరే అని భావించిన ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి 40% డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న కొత్త మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను అందించాలి. నాణ్యత లోపిస్తే ఉపేక్షించం కఠినంగా చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో కల్తీ అనే మాటే ఉండకూడదు పరిశుభ్రతలో తేడా రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి విద్యార్థులతో కలిసి సహపంచి భోజనం చేశారు. అనంతరం రావినూతల గోవిందపురం జానకిపురం గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాపల్లి గ్రామానికి నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు,వట్టికుంట రామకృష్ణ, మాజీ ఎంపిటిసి పిల్లలమర్రి మహేశ్వరి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్ కే జానీ పాషా, తదితరులు.

## అల్లు అర్జున్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)..



సుమారు 20ఏండ్ల నుంచి ఆ థియేటర్‌కు నేను వెళ్తున్నా. దాదాపు 30 సార్లు అక్కడ సినిమా చూశా. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటన జరగలేదు. త్వరలోనే ఆమె కుటుంబాన్ని కలుస్తా. ప్రస్తుతం కేసు కోర్టులో ఉంది. దీని గురించి మాట్లాడాలనుకోవడం లేదు” అని అన్నారు. అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ కూడా మీడియాతో మాట్లాడుతూ జాతీయ, స్థానిక మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ హాస్టల్స్

(మొదటి పేజీ తరువాయి)..

ఎంపికయ్యారన్నారు. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్‌రెడ్డి ఐపీఎస్.. వీరు సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులేనని, రెసిడెన్షియల్ స్కూల్‌లో చదు వుకున్న వారు ఎంతో మంది గొప్పగా రాణిం చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల లో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందన్నారు. విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, ప్రమాణా లు పెంచాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోందన్నారు. ‘ఇటీవల ఫుడ్ పాయిజన్‌తో బాలిక మరణించడం బాధాకరం.. ఆ తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారో మనం అర్థం చేసుకోవాలి.. పిల్లల పట్ల శ్రీమంతుడుకి, పేదవాడికి ఒకే రకమైన ప్రేమ ఉంటుంది. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇది మన గౌరవ ప్రతిష్టలను పెంచేదా.. తగ్గించేదా..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది’ అని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, 11 వేల ప్రయివేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 8 ఏండ్ల నుంచి డైట్ చార్జీలు, 16 ఏండ్లుగా కాస్మొటిక్ చార్జీలను పెంచలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ దశ, దిశను మార్చి తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాముల్ని చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నైపుణ్యం లేకపోవడం వల్లే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే టాటా సంస్థతో కలిసి 75 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శమన్నారు. 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రతి నియోజకవర్గంలోనూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు రాష్ట్ర సంపద.. నాణ్యమైన విద్యతోపాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు.



## నేటినుంచి గ్రూప్-2 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)..



ఆయన మాట్లాడుతూ ఆదివారం నుంచి గ్రూప్–2 పరీక్షలు ప్రారంభమవుతాయనీ, పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్–2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని చెప్పారు. 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. 49,848 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని వివరించారు. ఇప్పటి వరకు 75 శాతం మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పారు. 783 పోస్టులకు పరీక్ష జరుగుతున్నదనీ, ఒక్కో పోస్టుకు 70 మంది పోటీ పడుతున్నారనీ, ఆ ఒక్క పోస్టు తనదేననే విశ్వాసంతో రాయాలని కోరారు. ఎలాంటి అపోహలకు గురికావొద్దనీ, మెరిట్ వచ్చేలా రాయాలనీ, ఉద్యోగం వారిదేనని అన్నారు. ఓఎంఆర్‌ను అభ్యర్థులు పరిశీలించాలని సూచించారు. బయోమెట్రిక్ లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అవకాశం లేదన్నారు. 2015లో గ్రూప్–2 నోటిఫికేషన్ ఇచ్చినపుడు 2019లో భర్తీ అయ్యిందనీ, నాలుగేండ్ల సమయం పట్టిందని వివరించారు. ఈసారి తక్కువ సమయంలోనే భర్తీ చేస్తున్నామని అన్నారు. టీజీపీఎస్సీని, అభ్యర్థుల సామర్థ్యాన్ని నమ్ముకోవాలనీ, ప్రశాంతంగా పరీక్ష రాయాలని కోరారు. 58 స్ట్రోరేజీ పాయింట్లలో ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను ఉంచామని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష రాసే సమయంలో తప్ప చీఫ్ సూపరింటెండెంట్ (సీఎస్), టీజీపీఎస్సీ చైర్మెన్‌గా ఉన్న తనతో సహా ఎవరికీ ఏ ప్రశ్నలు ఉన్నాయో తెలియదని స్పష్టం చేశారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేస్తామన్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. వాటర్ బాటిళ్లను అనుమతించబోమన్నారు.

## ఇప్పటికైనా కళ్లు తెరవండి..

(మొదటి పేజీ తరువాయి)..

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడం పై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తు పై లేదా? అంటూ నిలదీశారు. నిన్న నల్గొండ – కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురై ఆసుపత్రి పాలయ్యాడని వెల్లడించారు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదన్నారు. ఏడాదిలో ఏ ఘనకార్యాలు చేశారని ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చారని దుయ్యబట్టారు..తాము గట్టిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వార్డెన్లు, ప్రిన్సిపల్స్ మీద చర్యలు తీస్కొని చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజనానికి నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెడుతున్నరని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం లేదని హరీశ్ రావు వేలెత్తిచూపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే గురుకులాల మొక్కుబడి సందర్శన కాకుండా పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి అని కోరారు. ప్రచారం కోసం కాదు పిల్లల భవిషత్తు కోసం ఆలోచించండి అని హరీశ్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చలికాలం పిల్లలు వణుకుతున్నారని, వేడి నీళ్ళు కూడా లేవన్నార, ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.. హాస్టళ్లలో పని చేసే సిబ్బంది జీతాలు ఇవ్వడం లేదని, . గ్రీన్ ఛానెల్ ఉంటే ఆరు నెలలుగా హాస్టళ్లకు ఎందుకు డబ్బులు ఇవ్వటం లేదు అని హరీశ్‌రావు నిలదీశారు.

## విద్యార్థుల ఉన్నతి కోసమే కామన్ డైట్..

(మొదటి పేజీ తరువాయి)..



నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకుందన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15రోజుల్లో నివేదిక తెప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందన్నారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.


# జమిలి ఎన్నికలను స్వాగతిస్తున్నాం

### జమిలి బిల్లుకు మా మద్ధతు

### జమిలి అమల్లోకి వచ్చినా 2029లోనే ఎన్నికలు

### వైసీపీ నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

### టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి:** జమిలి అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది 2029లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. శనివారం అమరావతిలో మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించాం. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోందన్నారు. ఆ పార్టీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారని, వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందని, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని సూచించారు. వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతి చోటా చర్చ జరగాలని, విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని కోరారు. గత పరిస్థితులను బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరికీ కనిపిస్తున్నాయని, 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసేది కాదని, భవిష్యత్తు తరాల బాగు కోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047 అని, సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడించారు. ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకువస్తామని, సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు–సమాధానాల రూపంలో నిర్వహిస్తామని చెప్పారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చ అంశాలు పంపి సమాధానాలు కోరుతామని, దీంతో సమయం సద్వినియోగం కావడంతో పాటు మంత్రులు–అధికారుల మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు. ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. అద్వాణీతో నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. ఆనాడు ఏపీ అభివృద్ధిలో ఆయన సహకారం మరువలేనిది” అని చంద్రబాబు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066